
# షోకేసులో బొమ్మ



“షర్మిలా.. నా ప్రపోజల్ మరోసారి ఆలోచించండి” చివరి ప్రయత్నంగా చెప్పి లేచాడు దేవ్‌డా.

“తప్పకుండా.. నాకు షాట్‌కు టైమైంది ప్లీజ్” అంది తనూ లేచి నిలబడి షర్మిల.

దేవ్‌డా టయోటాలో వెళ్ళిపోయాడు.

అతని కారు కనుమరుగయ్యే వరకు చూసి అసిస్టెంట్ డైరెక్టర్ వచ్చి ‘మేడమ్ షాట్ రెడీ’ అనడంతో సెట్‌వైపుకు నడిచింది.

కేవలం ఇండస్ట్రీలోకి వచ్చిన రెండేళ్ళలోనే ఇరవై సినిమాలు చేసి, అందులో నాలుగుసార్లు హేట్రిక్ ఇచ్చిన హీరోయిన్ షర్మిల.

**సూరేపల్లి విజయ**

ఆమె సినిమాలోవుంటే ఆ సినిమా మినిమమ్ గ్యారంటీ హీరోతో పని లేకుండా ఆమె కోసమే సినిమాకు వస్తారు.

రెండేళ్ళలోనే ప్రముఖ హీరోలందరి సరసన నటించిన హీరోయిన్ షర్మిల ఒక్కర్తే. ఎంత హఠాత్తుగా చిత్రరంగంలోకి వచ్చిందో అంతే హఠాత్తుగా, నటిగా రిటైర్ అవ్వబోతున్నట్టు ప్రకటించి సంచలనం సృష్టించింది.

## అన్నీ తెలుసు

షర్మిలా ఠాగూర్, పటౌడీల గారాలపట్టి సోహా అలీఖాన్ వెండితెరపైన అడుగుపెట్టబోతోంది. తల్లి, అన్న, వదిన సినీ పరిశ్రమకి చెందినవాళ్ళవడంతో ఈమె తెరంగేట్రాన్ని అందరూ ఉత్సుకతతో ఎదురు చూస్తున్నారు. నటనకన్నా, ఎక్స్‌పోజింగ్‌కే ప్రాధాన్యతనిస్తున్నారు కదా! నీ పరిస్థితేంటని అడిగితే "చిన్నప్పటి నుంచీ ఇక్కడి సంగతులన్నీ నాకు తెలుసు! జనానికి ఏం కావాలో అదే తెరపైకి ఎక్కిస్తారు కదా! కాలంతో పాటు మనమూ నడవాల్సిందే!"నంటూ ఎక్స్‌పోజింగ్‌కి గ్రీన్ సిగ్నేలూపేసింది. బి.ఎ.హిస్టరీ చదివిన ఈ భామ "మా వంశం చరిత్రేంటో నాకు తెలుసు. అలాగని వారికి మచ్చ తెచ్చేలా కూడా ఏమీ ప్రవర్తించనని" ఇంట్లో వారికి పరోక్షంగా ధైర్యం చెప్పింది. మొత్తంమీద సోహా బాగానే మాటలు నేర్చింది కదూ!



ఇండస్ట్రీలో ఆ విషయం ఎవరికీ మింగుడుపడలేదు. అడ్వాన్స్ తీసుకున్న సినిమాలన్నీ త్వరత్వరగా పూర్తిచేసింది. కొత్త సినిమాలు కమిటవ్వడం లేదు. షర్మిల తల్లి, ఆమె మేనమామ ఎంత చెప్పినా వినలేదు.

షర్మిల రిటైర్ నిర్ణయానికి రకరకాల కారణాలను అన్వయించడం మొదలెట్టింది ఇండస్ట్రీ. కొన్ని పత్రికలు లవ్ ఎఫైర్ అంటే మరికొన్ని ఆమె డిప్రెషన్‌లో పడిందని రాశాయి.


సరిగ్గా ఇలాంటి పరిస్థితిలోనే దేవ్‌డా రంగప్రవేశం చేశాడు. ప్రముఖ నగరాల్లో చీరల షాపులు వున్న దేవ్‌డా సినిమాలకు ఫైనాన్స్ కూడా చేస్తాడు. సినిమావాళ్ళ గ్లామర్‌ని తన వ్యాపారానికి ఎలా అనువుగా మార్చుకోవాలో తెలిసిన వ్యక్తి.

షర్మిలను కలిశాడు. తనో ప్రపోజ్ చేశాడు. ముప్ఫయి అయిదేళ్ళ దేవ్‌డాకు ఇంకా పెళ్ళి కాలేదు. తను షర్మిలను చేసుకుంటానన్నాడు.

ఆ ప్రపోజ్ విని ఆశ్చర్యపోయింది.

"నా ప్రపోజ్ మీరు ఆలోచించండి. సినిమా వాళ్ళని పెళ్ళి చేసుకోవాలంటే చాలామంది విముఖంగా ఉంటారు.

మీకు తెలియనిదేముంది. అందుకే రెండోపెళ్ళివాళ్ళనో, వేరే మతస్థులనో చేసుకుంటున్నారు. నాకు మిమ్మల్ని పెళ్ళి చేసుకోవడంలో ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు మరో సంవత్సరం నటిగా కొనసాగండి. ఈ సంవత్సరంలో మన చీరల బిజినెస్ మీ పాపులార్టీ ద్వారా రెట్టింపు చేసే మార్గం ఆలోచించాను. నేను ప్రెస్‌లో అనౌన్స్ చేస్తాను. దేవ్‌డా చీరల కంపెనీ ఓనర్ మిమ్మల్ని పెళ్ళి చేసుకోబోతున్నాడన్న వార్తకు మంచి ప్రాధాన్యం ఉంటుంది. దాంతో మన చీరల బిజినెస్‌కు ఓ గ్లామర్ ఏర్పడుతుంది. మీ పెళ్ళికి నేను ఇచ్చిన ప్రెస్ అనౌన్స్‌మెంట్ ఓ సెక్యూరిటీని ఏర్పరుస్తుంది. ప్రస్తుతం దేవ్‌డా చీరలకు గ్లామర్ తగ్గింది. ప్రస్తుత పరిస్థితుల్లో గట్టెక్కే మార్గం ఇదొక్కటే, ఉభయత్రా లాభమే" అన్నాడు దేవ్‌డా.



## భర్తే కథకుడు!

'అరవయేళ్ళ ముసలాడికి దసరాపండుగ' సామెత సంగతేమో కానీ వివాదాస్పద రచయిత సల్మాన్‌రష్దీ సంగతి మాత్రం అలాగే ఉంది. ప్రముఖ మోడల్ పద్మలక్ష్మిని వివాహం చేసుకుని, అదే ఊపులో చెట్టాపట్టాలేసుకుని దేశవిదేశాలు తిరుగుతున్న ఈ అరవయేళ్ళ యువకుడు భార్య కోసం ప్రత్యేకంగా ఓ కథ రాశాడట. ఆ కథతో పద్మలక్ష్మి ప్రధాన హీరోయిన్‌గా త్వరలో హిందీలో ఓ సినిమా తీయబోతున్నట్లు బోగట్టా! 'బూమ్'లో అమితాబ్‌ని మురిపించిన పద్మలక్ష్మికి నిజ జీవితంలోనూ వృద్ధులంటేనే మక్కువని బాలీవుడ్ జనాలు చెవులు కొరుక్కుంటున్నారు.



## 'మున్నాభాయ్'కి పెరిగిన డిమాండ్!

సంజయ్‌దత్ నటించిన 'మున్నాభాయ్ ఎం.బి.బి.ఎస్' సినిమాకి దక్షిణ భారతదేశంలో విపరీతంగా డిమాండ్ పెరిగిందట! హిందీలో సూపర్‌డూపర్ హిట్టయిన ఆ సినిమా హక్కులు 'మాకు కావాలంటే మాకు కావాలంటూ అన్ని సంస్థలూ పోటీ పడుతున్నాయట. తెలుగులో వెంకటేష్ హీరోగా చేస్తాడని ముందు పుకార్లు వినిపిస్తే, చిరంజీవి చేస్తాడని మరికొందరు చెబుతున్నారు. వీళ్ళెవరూ కాదు, కమల్‌హాసన్ చేస్తాడని మరో పుకారు! తమిళం, కన్నడ, మలయాళాల్లోనూ ఇదే తంతు! ఏది ఏమైనా మున్నాభాయ్‌కి మాత్రం విపరీతమైన డిమాండ్ ఏర్పడింది మాత్రం నిజం!

ఆ ప్రపోజ్ విని మౌనంగా ఉండిపోయింది షర్మిల. దేవ్‌డా మరీ మరీ ఒత్తిడి చేయడంతో ఆలోచిస్తానంది.

* * *

షర్మిల ఆలోచిస్తోంది.

తను చిత్రపరిశ్రమ నుంచి తప్పుకోవడానికి కారణం, ఆ పరిశ్రమలో ఇమడలేకపోవడమే.

ఎప్పుడు చూసినా కృత్రిమ నవ్వు. ప్రొడ్యూసర్‌ని చూసినా, హీరోని చూసినా, ఫైనాన్సర్‌ని చూసినా హిపోక్రసీ.. హిపోక్రసీ.. ఒక్కోసారి కొందరి వెకిలిచేష్టలను భరించాలి. అంతకన్నా తనకారంగమే ఇష్టం లేదు. ఏ గుర్తింపు లేకుండా ఓ సాదా సీదా అమ్మాయిగా ఓ మంచి వ్యక్తికి భార్యగా ఉంటేచాలు. అతను ఆఫీసు నుంచి రాగానే చిరునవ్వుతో స్వాగతించి, కాఫీ ఇచ్చి అతనితో కలిసి భోంచేసి ఓ బిడ్డకు తల్లిగా తన జీవితాన్ని పరిపూర్ణం చేసుకోవాలి.

స్వేచ్ఛలేని ఈ గ్లామర్ బ్రతుకు తనకొద్దు. ఆ భావాలు ఆమెలో బలంగా నాటుకున్నాయి. తన వాళ్ళకు తన నిర్ణయం ఇబ్బంది కలిగించకూడదు. అందుకే రెండేళ్ళలో తను సంపాదించిన లక్షలన్నీ వాళ్ళ పేరు మీద ట్రాన్స్‌ఫర్ చేసింది. సినిమాలు త్వరగా పూర్తిచేస్తోంది. సరిగ్గా ఇలాంటి సమయంలో దేవ్‌డా ప్రస్తావన ఆమెను ఇబ్బందిలో పడేసింది.

తనకు ఓ భద్రత కలిపించడం కోసం కాదు. తనని అతని వ్యాపారానికి ముడిసరుకుగా ప్రకటన వస్తువుగా చూసుకోవాలనుకుంటున్నాడు. బట్టల షాపు ముందు ఓ షో కేసు పెట్టి, అందులో అందమైన బొమ్మను పెట్టి ఆంతకన్నా అందమైన చీరను చుట్టి కస్టమర్లని ఆకర్షించి వ్యాపారం చేసుకునేవాళ్ళకు, దేవ్‌డాకు పెద్ద వ్యత్యాసం లేదు. కాకపోతే ఇక్కడ సినిమా గ్లామర్ అనే షో కేసులో హీరోయిన్ అయిన తనని పెట్టి, ఇమేజ్ అనే చీరను చుట్టి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలను కుంటున్నాడు.

తల విదిల్చింది షర్మిల.

అప్పుడు గుర్తుకొచ్చాడు విరించి.

బ్యాంకులో మామూలు క్యాషియర్ ఉద్యోగి.

తనంటే అభిమానం. అలా అని తనకోసం కటౌట్లు పెట్టడు. ప్రేమలేఖలు రాయడు. కేవలం తన చిత్రం ప్రారంభోత్సవం రోజున వచ్చి బొకే ఇచ్చి గ్రీటింగ్స్ చెప్పి వెళ్తాడంతే.

విచిత్రమైన వ్యక్తి అనుకుంది ఎన్నోసార్లు అతని గురించి ఆలోచిస్తూ.

ఇప్పుడు మరింతగా అతని గురించి ఆలోచిస్తూ ఓ నిర్ణయానికి వచ్చింది.


++ ++ ++

మేడమీద ఓ సింగిల్ రూమ్‌లో, లుంగీతో షేవ్ చేసుకుంటున్న విరించి ఇంటి ముందు గొడవ వినిపించడంతో అలాగే గడ్డం మీద సబ్బు నురగతో బయటకువచ్చి చూసి స్టన్నయ్యాడు.

ప్రముఖ సినీ హీరోయిన్ తన అభిమాన నటి షర్మిల తన గదివైపు వస్తోంది. జనం ఆమెను గుర్తుపట్టి ఈలలు, కేకలు వేస్తున్నారు.

విరించిని ఆ పోజిషన్‌లో చూసి నవ్వింది షర్మిల. విరించి గభాలున లోనికి వెళ్ళి మొహం కడుక్కున్నాడు. షేవింగ్ మధ్యలోనే ఆపేశాడు.

మీరు శ్రమ అనుకోకుండా వెంటనే ప్యాంటు, షర్ట్ వేసుకొని నాతో రండి అంది షర్మిల. ఇంకేం ఆలోచించకుండానే ప్యాంటు, షర్టు వేసుకుని ఆమె కూడా బయల్దేరాడు. కారు అర కిలో మీటరు దాటినా



వెనక నుంచి అరుపులు వినిపిస్తూనే ఉన్నాయి.

కారు షర్మిలే డ్రైవ్ చేస్తోంది.

డ్రైవ్ చేస్తూనే అడిగింది విరించిని "మీ జీతమెంత?"

ఒక్క క్షణం ఆగి చెప్పాక అడిగాడు విరించి "ఎందుకడుగుతున్నారో తెలుసుకోవచ్చా?"

"మీకు అభ్యంతరం లేకపోతే నన్ను పెళ్ళిచేసుకుంటే మీ జీతం మనిద్దరికీ సరిపోతుందో లేదో తెలుసుకుందామని" చాలా క్యాజువల్‌గా అంది.

అర్థం కానట్టు చూస్తుండిపోయాడు విరించి.

"అవును.విరించి.. మీ గురించి పెద్దగా వివరాలు తెలియవు. మీరో అభిమాని అని బ్యాంకు ఉద్యోగి అని తెలుసు. నేను నటిగా రిటైర్ అవుతున్నానన్న విషయం మీకు తెలుసనుకుంటా."

విరించి తెలుసన్నట్టు చూశాడు.

"చాలామంది అభిమానులు మీరు రిటైర్ అవ్వొద్దంటూ ఉత్తరాలు రాశారు. కొంతమంది రిటైర్ అయితే ఆత్మహత్య చేసుకుంటాం అని బెదిరించారు. మరి మీరేమిటి?"

"అది మీ వ్యక్తిగత నిర్ణయం. నేను మీ లోని నటిని మాత్రమే అభిమానించాను. మీరు నటనిస్తున్నంతకాలం అభిమానించి, నటించడం మానేశాక అభిమానించడం మానేయడానికి నేనేం మిమ్మల్ని వ్యక్తిగతంగా అభిమానించడం లేదు.

సావిత్రిగారిని ఇంకా అభిమానిస్తాను నేను. ఘంటసాలగారిని అభిమానిస్తాను. ఎస్వీ ఆర్ గారిని, ఎన్టీ ఆర్ గారిని అభిమానిస్తాను. ఆ అభిమానం అలా నిలిచిపోతుంది. మీరు నటిగా కొనసాగినా, సాగకపోయినా.."

"అదే, మీకున్న ఆ వ్యక్తిత్వం. నాకు నచ్చింది. అఫ్‌కోర్స్ మీక్కూడా నేను నచ్చాలి. నా ఆస్తిని మొత్తం మా వాళ్ళ పేరు మీద రాసేశాను. నాకిప్పుడు నటిగా పేరు తప్ప ఆస్తి లేదు. ఆ పేరు కూడా కొన్నాళ్ళు నటించడం మానేస్తే పోతుంది. మీలాంటి కొద్దిమంది అభిమానుల హృదయంలో తప్ప. నేను మంచి భార్యను, మంచి తల్లిని కావాలనుకుంటున్నాను. మీకు అభ్యంతరం లేకపోతే నన్ను పెళ్ళిచేసుకోండి" షర్మిల స్ట్రెయిట్‌గా చెప్పింది.

## హిందీ తెరపై పాక్ సుందరి!

పాకిస్తాన్ నటి మీరా హిందీ తెరపై ప్రత్యక్షం కానుంది. మహేష్‌భట్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్లో ప్రారంభం కానుందట! 1947 దేశవిభజన సమయంలో జరిగిన హిందూ ముస్లిం ఘర్షణల నేపథ్యంలో ఈ చిత్రం సాగనుందని బోగట్టా! "నేను చూసిన హీరోయిన్లలో మీరా మాత్రమే ఈ పాత్రకు తగినది" అంటూ మహేష్‌భట్ సర్టిఫికేట్ ఇచ్చాడట!



అది సంభ్రమమో... విభ్రమమో.. ఆశ్చర్యమో.. ఆనందార్షహతివేకమో..

"మీరు మాట్లాడుతున్నది"

"అక్షరాల నిజం"

"నన్నే ఎందుకు పెళ్ళి చేసుకోవాలను కుంటున్నారు?"

"ఎవర్నో పెళ్ళి చేసుకోక తప్పదు కాబట్టి. ఆ ఎవరో బిజినెస్‌మాన్ కాకుండా, సినీ రంగంలో వున్న వ్యక్తి కాకుండా మామూలు మనిషి కావాలనుకున్నాను. మీకేమైనా అభ్యంతరమా?"

"నటిగా మీరంటే అభిమానమే. అయినా నా భార్య నటించడం నాకు ఇష్టం లేదు."

"నేనిప్పుడు నటిని కాదు"

"నిజమే. కానీ దేవ్‌డా లాంటి గ్రేట్ పర్సనాల్టీని కాదని.."

"దేవ్‌డా నన్ను షోకేసులో బొమ్మలా చూసుకోవాలనుకుంటున్నాడు. నా సినిమా గ్లామర్‌ని షో కేసులా మార్చి, నన్ను ఓ బొమ్మని చేసి నా ఇమేజ్‌ని అలంకారం చేసి, తన భార్య స్థానాన్నీ, తన వ్యాపార ప్రచారాన్నీ భర్తీ చేసుకోవాలనుకుంటున్నాడు. నాక్కావల్సింది షో కేసు బొమ్మ జీవితం కాదు.

నా హృదయాన్ని షో కేసుగా మార్చి, అందులో నన్ను బొమ్మగా మార్చుకో. నా బిడ్డ మనసనే షో కేసులో తల్లి అనే బొమ్మగా మారడానికి సిద్ధమే.

అయితే జీవం లేని బొమ్మగా కాదు, జీవమున్న 'అమ్మ'గా ప్రేమ పంచే భార్యగా ఆ బొమ్మలో పరకాయ ప్రవేశం చేయాలని నా కోరిక."

"మీ షూటింగ్ కమిట్‌మెంట్స్ పూర్తయ్యాయా?" అడిగాడు విరించి.

"పూర్తయ్యాయి" అంది షర్మిల.

"కారు మీ ఇంట్లో అప్పగించి, ఆటోలో నా ఇంటికి.. సారీ మనింటికి వెళ్దాం కట్టుబట్టలతో"

ఆమె అతని భుజం మీద తల వాల్చి నవ్వి అంది "అలాగే అర్జంటుగా కట్టుకోవడానికి రెండు చీరలు కొనండి." ☆

## పాహిమాం సరస్వతి

చిక్కును సత్యలోకమున చక్కని చుక్కగ
బ్రహ్మకెప్పుడున్
చిక్కును సర్వ శాస్త్రముల చిక్కును కవులకు
గంటమందునన్
చిక్కును నృత్యగీతముల చిక్కును
భూసురులందు సంధ్యలన్
చిక్కును వేదమంత్రముల చిక్కును సరస్వతి
ధర్మమార్గమున్

- కోట అమ్మణ్ణమ్మ